ప్రజాశక్తి





సోమవారం 4 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

టిడిపిలో సీట్ల లొల్లి

- గుడివాడ అభ్యర్థి ఎంపికకు త్రీ మెన్ కమిటీ
- పోటీ పడుతున్న రావి, వెనిగండ్ల
- కార్యకర్తల్లో గందరగోళం



రావి



రాము

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడకముందే టిడిపిలో సీట్ల లొల్లి మొదలైంది. గుడివాడలో అభ్యర్థి ఎంపిక టిడిపి అధిష్టానానికి తలనొప్పిగా మారింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము గుడివాడ అసెంబ్లీ సీటు కోసం పోటీ పడుతున్నారు. అభ్యర్థి ఎంపికకు అధిష్టానం త్రీమెన్ కమిటీని నియమించింది. ఈ కమిటీ నివేదికలు రాకముందే మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. జనసేనతో పొత్తు, సీట్లు కేటాయింపు, పలు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రాకపోవడం పార్టీ శ్రేణులను ఆయోమయానికి గురిచేస్తోంది.

టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ సొంత జిల్లా కృష్ణాలో ఆ పార్టీకి గట్టిపట్టుంది. అయితే ఎన్నడూ లేని విధంగా గత ఎన్నికల్లో ఎదురు దెబ్బతగిలింది. వైసిపి హవాలో ఏడు అసెంబ్లీ స్థానాలకు గన్నవరం సీటు మాత్రమే గెలవగలిగింది. తిరిగి ఈ జిల్లాలో పూర్వ వైభవం సాధించేందుకు టిడిపి అధిష్టానం ప్రయత్నాలు మొదలెట్టింది. అర్థికంగా, సామాజికంగా బలమైన అభ్యర్థులను రంగంలో దించడానికి కృషి చేస్తోంది. వీటికి తోడు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేస్తున్న గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, వల్లభనేని వంశీపై టిడిపి శ్రేణులు ఆగ్రహంతో ఉన్నాయి. ధీటైన అభ్యర్థులను రంగంలోకి దించి వారిరువురిని ఓడించాలని వ్యూహరచన చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల వైసిపి నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్న యార్లగడ్డ వెంకట్రావుకు గన్నవరం సీటును అధిష్టానం ఖరారు చేసిందని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఈ టిక్కెట్ కేటాయింపు విషయంలో సుదీర్ఘకాలం పార్టీలో పని చేసిన నేతలకన్నా డబ్బు సంచులతో పార్టీ ఫిరాయించిన వారికే అధిష్టానం ప్రాధాన్యత ఇచ్చిందనే విమర్శలు వినవచ్చాయి. గుడివాడ సీటు కేటాయింపు విషయంలో ఇద్దరు నేతల మధ్య కోల్డ్ వార్ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. గుడివాడ టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము పోటీ చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తొలుత ఇద్దరూ కలిసి పని చేసినా తదనంతరం ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో పార్టీ కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీకి బలమైన అభ్యర్థి ఎంపిక కోసం త్రీ మెన్ కమిటీ వేసింది. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ రాజు, కేశినేని చిన్ని సభ్యులుగా ఉన్నారు. వీరు నియోజకవర్గంలో పర్యటించి క్షేత్రస్థాయి అభిప్రాయాలు, బలమైన అభ్యర్థి ఎవరు? ఎవరైతే గెలుస్తారో నివేదిక ఇవ్వాల్సిందిగా పార్టీ అధిష్టానం ఆదేశించింది. మరోవైపు రాబిన్ శర్మ టీం గత 40 రోజులుగా క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుంది. టిడిపి అభ్యర్థిగా ఎవరైతే బలంగా పోటీ ఉంటుందో? ఎవరు గెలుస్తారు? తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటోంది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు (మిగతా 6లో)

నేడు తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు

విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెరిగిన ధరలను తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 30 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు సిపిఎం చేపట్టిన సమరభేరిలో భాగంగా సోమవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సిపిఎం కార్యదర్శులు వై.నరసింహారావు, డి.వి.కృష్ణ తెలిపారు. సమరభేరిలో భాగంగా ఇప్పటికే కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ, సచివాలయాల వద్ద నిరసనలు, అర్జీలు, నిరుద్యోగ యువతతో సమావేశాలు, విద్యుత్ బిల్లుల దహనం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 4వ తేదీ సోమవారం తహశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నరసింహారావు, డి.వి.కృష్ణ కోరారు.

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్

పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

విజయవాడ నగరంలో ఆదివారం జరిగిన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడమి, నావెల్ అకాడమి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఉదయం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు బిషప్ అజరయ్య జూనియర్ కళాశాలలో 373 మందికి 167 మంది, మధ్యాహ్నం నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పరీక్షకు 373 మందికి 164 మంది, ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ పరీక్షకు 329 మందికి 137 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పిబి సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాలలో ఉదయం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 226 మందికి 91 మంది, మధ్యాహ్నం నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పరీక్షకు 226 మందికి 93 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావెల్ అకాడమీ పరీక్షకు కాకరపర్తి భావనారాయణ కళాశాలలో సెంటర్ ఎలో 373 మందికి 191 మంది, సెంటర్ బిలో 223 మందికి 110 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షలను నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు లైజన్ ఆఫీసర్లు, ఎనిమిది మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు పర్యవేక్షించారని, పటిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ అత్యంత పగడ్బంధీగా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కృషి

ఎన్‌టిఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య



ప్రజాశక్తి-విజయవాడ

గిరిజన బాలబాలికల్లో విద్యావ్యాప్తికి పలు కార్యక్రమాలు అమలు పరుస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డిటిడబ్ల్యుఒ) రుక్మాంగదయ్య పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు.



ప్రశ్న: గిరిజన పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

గిరిజన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పలు చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలలకు విద్యార్థులను పంపించే దగ్గర నుంచి, హాజరు శాతం పెంచడం, వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించడం, పుస్తకాలు దగ్గర నుంచి హాస్టల్స్‌లో కాస్మోటిక్స్ ఛార్జీలు, మెనూ ఛార్జీలు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుంది. ఇతర అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండటం జరుగుతుంది. హాస్టళ్లలో కూడా స్టడీ అవర్స్ పెంచడం, వార్డెన్ల పర్యవేక్షణలో మంచి ఫలితాలు సాధించే దిశగా గిరిజన విద్యార్థుల్లో మెరుగైన ఫలితాల సాధనకు పలు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రశ్న: గడిచిన ఏడాదిలో ఎన్‌టిఆర్ జిల్లాలో పదో తరగతి ఫలితాలు ఎలా వచ్చాయి.?

గత విద్యాసంవత్సరానికి (మిగతా 6లో)

దిక్కుతోచని రైతన్న

- నీరు లేక ఎండుతున్న వరి
- దివిసీమలో వంతుల వారీగా కాలువలకు నీరు



ప్రజాశక్తి-మోపిదేవి: సాగునీటి కొరతతో దమ్ము చేసిన చేసిన నేల ఎండిపోతోంది... నాట్లు వేసిన చేను బీటలు వారుతోంది... పిండి చల్లిన చేనులో వరి మొక్కలు అల్లాడిపోతున్నాయి... ఇదీ ప్రస్తుతం కృష్ణాజిల్లాలో రైతుల పరిస్థితి. నాగాయలంక మండల పరిధిలో వక్కపట్లవారిపాలెం రెగ్యులేటర్ సెంట్రల్ ఛానల్ 4ఎ పంట కాలువ, కమ్మనమోల 3, 4 నెంబర్ పంట కాలువల ఆయకట్టుకు సాగునీరు అందక నాట్లు వేసిన పొలాలు బీటలు వారిపోతున్నాయి. సాగునీరు పుష్కలంగా ఉందని, చంద్రబాబు హయాంలో అయినా కరువు వస్తుందేమో కానీ, తమ హయాంలో ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయని వైసిపి నాయకుల ఆర్భాటం చూసి సాగునీరు సక్రమంగా ఇస్తారని భావించి దుక్కి, దమ్ము, నారుమడి, నాట్లకు, పిండికి ఎకరాకు రూ.18 వేలు ఖర్చు పెట్టిన రైతులు సాగునీరు ప్రవహించని పంట కాలువలను చూసి లోలోపల రోధిస్తున్నారు. ఇంకో నాలుగు రోజులు ఆగితే తమ నాట్లు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అంతగా బాధపడటానికి ప్రధాన కారణం నెల రోజుల కిందట కృష్ణానదికి వచ్చిన వరద నీటిని ప్రకాశం బ్యారేజీ వద్ద నిల్వ ఉంచకుండా సముద్రంలోకి వదిలేసి నెల తిరగకముందే అధికారులు సాగునీరు లేదని వంతుల వారి విధానంలో రైతులు నీటిని వాడుకోవాలని ప్రకటించడమే. అవనిగడ్డ మెయిన్ రెగ్యులేటర్ నుండి కోడూరు నాగాయలంక పంట కాలువలకు వారం రోజులు లెక్కన కోడూరు వైపు మూడున్నర రోజులు నాగాయలంక వైపు మూడున్నర రోజులు వంతుల వారిగా ఇరిగేషన్ అధికారులు సాగునీటిని విడుదల చేస్తున్నారు. నాగాయలంక మండలం బర్రింకల గ్రామానికి నాగేశ్వరావు తన సొంత పొలం రెండు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాల కౌలుకు తీసుకుని సాగు మొదలుపెడితే ప్రకతి సహకరించక పంట కాలువల్లో పుష్కలంగా సాగునీరు లేక వరి నారుమడి సిద్ధం చేసిన నాటి నుంచి పెట్టిన ప్రతి రూపాయి నష్టపోవాల్సి వచ్చింది. దమ్ము చేసిన పొలం నీళ్లు లేకుండా ఎండిపోతే ఎకరానికి రూ.20 వేలకు పైగా పెట్టిన పెట్టుబడి అక్కరకు రాదని ఆవేదన చెందాడు. ఇంటి దగ్గర నుంచి పొలానికి వెళ్లిన రైతు నీరులేక ఎండిపోతున్న (మిగతా 6లో)

అనాసాగరంలో పారిశుద్ధ్యం అధ్వానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాల్టీ పరిధిలోని అనాసాగరం గ్రామం 20వ వార్డు, 1వ వార్డులలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉంటుందని గ్రామస్థులు వాపోతున్నారు. రోజుల తరబడి డ్రెయినేజిల్లో పూడికలు తీయకపోవటం, పిచ్చి మొక్కలు మొలిచిపోవటంతో దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఒకటవ వార్డులో డ్రెయినేజిల్లో పూడికలు తీయకపోవటంతో చెడు వాసన వస్తుందని, ఆదివారం పూట మాంసం కళేబరాలు రోడ్డు పక్కన, మురుగు కాలవల్లో వేస్తుండటం వల్ల దుర్గంధం భరించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. అనాసాగరం గ్రామంలో సుమారు 4 వేలకు పైగా జనాభా ఉన్నారు. ప్రతి వీధిలో డ్రెయినేజిలు నామమాత్రంగా ఉన్నాయి. మురుగునీరు పారుదల అంతంత మాత్రంగా ఉంటుంది. మున్సిపాల్టీ వారు ప్రతి రోజు రహదారులు క్లీనింగ్ చేయకపోవటంతో దుమ్ము,దూళితో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు రోడ్లు పక్కన నరికేసిన చెట్లు కొమ్ములు ఇప్పటికీ తీయకపోవటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది.

భారీ వాహనాలకు సిసి రోడ్లు ధ్వంసం

నందిగామ జగనన్న కాలనీకి భారీ వాహనాలు వెళ్లే క్రమంలో సిసి రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. రోడ్ల మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. అనాసాగరం గ్రామంలో పలు చోట్ల సిసి రోడ్లు ఇప్పటికీ లేకపోవటంతో వర్షం వస్తే చిత్తడి చిత్తడి అవుతున్నాయి. చెత్తా,చెదారంతో రోడ్లు పూర్తిగా దుమ్ముతో దర్శనం ఇస్తున్నాయి. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ రోడ్లు వెడలప్పు లేకపోవటంతో వాహనాలు ఎదురెదురు వచ్చినప్పుడు రెండో వాహనం కిలో మీటరు వెనక్కి వెళ్ల వలసి వస్థోంది. తక్షణమే సిసి రోడ్లు వెడల్పు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజిలు నిర్మాణాలు అంతంత మాత్రమే...

అనాసాగరం గ్రామంలో డ్రెయినేజిలు నిర్మాణాలు అంతంత మాత్రంగా ఉన్నాయి. పలు చోట్ల డ్రెయినేజిలు లేకపోవటంతో మురుగు నీరు రోడ్ల మీదపారుతుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనాసాగరం గ్రామంలో మంచినీటి సమస్య జఠిలం...

అనాసాగరం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. 15 రోజులకు ఒకసారి మంచినీరు వస్తుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంఎల్ఎ గడపగడపకు వచ్చిన క్రమంలో మంచినీటి సమస్య ఉందని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ప్రజలకు తాగునీరు అందించిన దాఖలాలు లేవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అనాసాగరం గ్రామంలో పారిశుధ్యం మెరుగు పర్చాలి : కర్రి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు

అనాసాగరం గ్రామంలో పారిశుధ్యం మెరుగు పర్చాలని సిపిఎం నాయకులు కర్రి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పన అంతంత మాత్రంగానే ఉంది. డ్రెయినేజిలు లేవు. మురుగునీరు పారుదల లేవు. దుర్గంధ వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిసి రోడ్లు లేవు. పలు చోట్ల స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి.



అనాసాగరం గ్రామంలో డ్రెయినేజిలు

నేడు ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - గంపలగూడెం : సోమవారం ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు వెదురు వెంకటరెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు వాసవీడు ప్రతిభ విద్యాలయంలో జరుగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని రెడ్డి కోరారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- నందిగామ : నంది గామ పట్టణంలో గాంధీ సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన అధినేత, సినీ హీరో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకురాలు తంబళ్లపల్లి రమాదేవి, పూజారి రాజేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జనసేన కార్యకర్తలకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు, స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- నందిగామ : టిడిపి మినీ మేనిఫెస్టో ప్రకటించడంతో వైసీపీ పార్టీలో వణుకు పుడుతుందని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ పట్టణం లోని కాకాని నగర్ నందు ఆదివారం మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులు పట్టణ తెదేపా నేతలతో కలిసి నందిగామ పట్టణంలో బాబు షఉరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులలో వణుకు మొదలైందన్నారు. 45 రోజుల బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరుగుతూ రానున్న రోజులలో చంద్రబాబు ఇవ్వనున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో తెలిసేలా చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు రెడ్డిగూడెం మండల కేంద్రంలో గీతాంజలి హైస్కూల్‌లో మైలవరం డివిజన్ పరిధిలో గల 23 పాఠశాలల ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయవాడ లయోల కళాశాల ప్రొఫెసర్ తుమ్మల శ్రీ కుమార్ మాట్లాడుతూ ఉపాద్యాయులు మాత్రమే ఉన్నతమైన భావితరాలను తయారు చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్సా డివిజన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, ఉమ్మడి కష్ణాజిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు, గీతాంజలి హైస్కూల్ కరెస్పాండెంట్ కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి, స్పోర్ట్స్ ఛైర్మన్ కె.కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు, అనంతరం బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.



రేషన్ కార్డు అందజేస్తున్న కౌన్సిలర్

రేషన్ కార్డు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ఐదో వార్డ్‌కు చెందిన గుండ్ల కంట అమీనాభీ కుటుంబానికి చెందిన రేషన్ కార్డు సాంకేతికపరమైన ఇబ్బందులతో రద్దు చేయడంతో ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులైన తమకు రేషన్ కార్డు అందేలా చేయాలని వారు కోరారు. రేషన్ కార్డు సమస్యను మనోహర్ అధికారులతో చర్చించి, తిరిగి వారికి రేషన్ కార్డు వచ్చేలా కృషి చేసి ఆదివారం అమీనాభీ కుటుంబ సభ్యులకు మనోహర్ వాలంటీర్‌తో కలిసి రేషన్ కార్డు అందజేశారు. ఎంతో కాలం నుంచి రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న తమకు రేషన్ కార్డ్ అందించినందుకు మనోహర్‌కు అమీనాభి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి - నందిగామ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఒక వైసిపి నేతకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందంతో కలిసి నల్లటి వస్త్రాలను పట్టుకుని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తన కార్యాలయం నుంచి పాదయాత్రగా నందిగామ గాంధీ సెంటర్ చేరుకుని ఎన్టీఆర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఒక వైసిపి నాయకుడికి ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట ప్రక్రియ అప్పగించడాన్ని తాము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ నాయకులు అంగడాల పూర్ణకు ఈ విగ్రహం విషయంలో ఎలాంటి హక్కు లేదని విమర్శించారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల ప్రతిష్ట జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



నందిగామ గాంధీ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి అన్నారు. గరుడ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం లాల్ బహుదూర్ శాస్త్రి నగర్, ప్రకాష్ నగర్ క్రాస్ రోడ్డు, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్ రోడ్డు, అగాపే చర్చి ఎదురుగా జరిగింది. కంటి ఆసుపత్రి వైద్యులు నారాయణ, నాని పర్యవేక్షణలో రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. దంత వైద్యులు సిదార్ధ పలువురు రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల మంది రోగులుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామిరెడ్డి, హైమావతి, ఆదిరాల విజయ్ కుమార్,ఆసుపత్రి ఇంచార్జి హర్షసమీర్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న విజయలక్ష్మి



ఉపాధ్యాయురాలు ఝాన్సీకి నివాళులర్పిస్తున్న దశ్యం

అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం రుద్ర వరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యు రాలిగా పని చేస్తున్న పత్తిపాటి ఝాన్సీ (57) అనారో గ్యంతో మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొన్ని రోజులుగా ఝాన్సీ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఝాన్సీ భర్త పత్తిపాటి జయరామారావు మాజీ ఎంపిటిసి, వైసిపి నాయకులు. ఝాన్సీ పార్దేవ దేహానికి నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పిఆర్‌టియు నాయకులు పిల్లి జయరాజు, పెసరమల్లి శేఖర్ నివాళులర్పించారు.


సంతాపం

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో జుజ్జూరు గ్రామానికి చెందిన మాజీ గ్రామా ధికారి మునుసూపు గుడి వెంకటేశ్వరరావు (87) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి వివిధ రాజకీయ పార్టీలు చెందిన నాయకులు తెలిపారు. టిడిపి నాయకులు కాపా రాంబాబు వైసిపి నాయకులు పసుపులేటి సాయిబాబు మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపిపి షేక్ నాగుల్ మీరా సిపిఎం నాయకులు లాలా అహ్మద్ గౌస్ సంతాపం తెలిపారు.



ముత్యాలమ్మకు పుష్పాలంకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో గల శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శ్రావణమాస మహోత్సవంలో భాగంగా శ్రావణమాసం 3వ ఆదివారం అమ్మవారికి రంగరంగ వైబోగంగా పుష్పాలంకరణ నిర్వహించారు. యాత్రికులు దేవాలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నట్లు అధ్యక్షులు అప్పన మణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు నోముల శివకుమార్, కార్యదర్శి కొత్తా రమేష్ కుమార్ సహాయ కార్యదర్శ కొంకిమళ్ల సురేష్ కోశాధికారి అప్పన వెంకట పిచ్చయ్య, కమిటీ సభ్యులు మొరిశెట్టి నాగేంద్రం, దేవరశెట్టి నాగప్రసాద్, చీడే శ్రీరంగం, ఆరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పుష్పాలంకరణలో అమ్మవారు

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

ప్రజాశక్తి - నందిగామ : పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని జయ సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ పాములపాటి రామ్మోహన్ పేర్కొన్నారు. నందిగామ జయసిద్ధార్థ స్కూల్ లో మట్టి వినాయక విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కౌన్సెలింగ్ ఇచ్చారు. పాఠశాల కరెస్పాండెంట్ పాములపాటి రాంమెహన్ మాట్లాడుతూ వినాయకచవితికి మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం కలుషితం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు 'స్పందన'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని,ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.



కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 25 వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, కార్యాలయ అధికారులు పర్యవేక్షించారు.



వృద్దులకు భోజనం అందజేస్తున్న దృశ్యం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక పాటిమిదగల కరుణా పీఠంలో శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్దుల ఆశ్రమంలో సంఘం నాయకులు కరేటి రామచంద్రరావు వితరణతో వృద్దులకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి కుంభం నాగమణి, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, సభ్యుల మాకుల సత్యం, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో గన్నవరం జె ఎడ్ . పి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం కరాటే విజేతలకు బహుమతుల కార్యక్రమం జరిగింది. ఆగస్ట 5,6. తేదీలలో విశాఖపట్నం లో కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ వారి ఆధ్యర్యంలో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మన రాష్ట్రం నుంచి 500 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కష్ణాజిల్లా నుండి హాజరైన వారిలో ,గన్నవరం జె డ్.పి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులు పాల్గొనగా , అండర్ 14విభాగంలో మాన్య బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే సిహెచ్. శ్రావణి బ్రాజ్ మెడల్ ను, అండర్ 14విభాగం లో బ్లాక్ బెల్ట్ నుబొమ్మరెడ్డి.జయంత్ కైవసం చేసుకున్న సందర్భంగా , వారిని గుడ్ మార్నింగ్ వా కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. చి ప్పాడ చంద్ర శేఖర రావు, కార్యదర్శి డి. విక్టర్ బాబు ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలని అభిలషించారు, బహుమతులను సాదించించిన వీరు ఈనెల09, 10వ తారీకులలో కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం విశేషం. విజేతలకు బహుమతులును ప్రజ్ఞా స్కూల్ డైరెక్టర్ చెన్నారావు సమర్పించారు, ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ యు.వెంకట్రావు, రిటైర్డ్ ఏఎస్ ఐ. వేంకటేశ్వర రావు, వై. శ్రీనివాస రావు,భాను ప్రకాశ రెడ్డి, వల్లభనేని సీతా రామయ్య, మరియు కరాటే విద్యార్థులు, పలువురు వా కర్స్ మిత్రులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

టిడిపి సీనియర్ నేత పిచ్చిరెడ్డి మృతి

ప్రజాశక్తి ఉయ్యూరు : విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై కంకిపాడువద్ద శనివారం జరిగిన రో డ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై పోరంకిలో ప్రైవేట్ హాస్పిటల్ చికిత్సపొందుతూ టీడీపీ సీనియర్ నాయకుడు భీమవరపు పిచ్చిరెడ్డి (72) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మతదేహానికి ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమారం నిర్వహించి అనంతరం ఆయన బంధువులకు అప్పగించారు. పెదఓగిరాలలో నివా సం వద్ద ఆయన పార్థివ దేహాన్ని పార్టీ నాయకులు వైవీబీ రాజేంద్రప్రసాద్, బోడెప్రసాద్ సందర్శించి పార్టీ జెండాకప్పి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూ తి తెలియజేశారు. ఉయ్యూరు మాజీ ఎమ్మెల్యే అన్నే విజయలక్ష్మి, అనే శ్రీనివాసబాబు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు పిచ్చిరెడ్డి మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పిచ్చి రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అ భివద్ధికి విశేష సేవలందించిన ఆయన పెదఓగిరాల సర్పంచ్గా రెండు పర్యాయాలు, ఉయ్యూరు మండలపరిషత్ అధ్యక్షుడు, చెరకు అభివద్ధి మండలి చైర్మన్గా పనిచేసి న ఆయన జిల్లా తెలుగు రైతు విభాగంతో పాటు పలు పార్టీ పదవులలో క్రియాశీలక బాధ్యతలు నిర్వర్తించారు. పిచ్చిరెడ్డి హఠణ్మరణంతో గ్రామంలో విషాదచాయలు అలు ముకున్నాయి. ఆయన మతదేహానికి సోమవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

వైభవంగా గంగానమ్మ ఉత్సవం

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఉయ్యూరులో ఆదివారం గంగానమ్మ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాస ఆదివారం పురస్కరించుకుని సుందరమ్మ పేటలో అమ్మవారి ఆలయాన్ని నేత్రపర్వంగా అలంకరించారు. వేకువజామునుండి భక్తులు నీటిబిందెలు, పసుపుకుంకుమ, కోడిపుం జులు, గొర్రెపొటెళ్లతో డప్పువాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు.


జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు, జూదాలు ఆడేవారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు హెచ్చరించారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసు మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వులు మేరకు అవనిగడ్డ డిఎస్పీ పి.మురళీధర్ ఆదేశాల మేరకు చల్లపల్లి సీఐ బీబీ రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు రూ.2,220ల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసు తెలిపారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు, జూదాలు, చిత్తులాటలు, ఆడేవారి పై కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసు హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఎస్సై కోరారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు ప్రధాన సెంటర్లో కోడూరు ఆదివారం సాయంత్రం ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాగితాలు లేని వాహనాలకు చలానాలు విధించారు. అలాగే మోటరు వాహ నాలపై పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో వాహనాల మీద ఉన్న పెండింగ్ చలనాలు పరిశీలించి, పెండింగ్ చలానాలు ఉన్న వాహన యజమానులు, మీసేవ కేంద్రం ద్వారా ఫోన్ పే లా ద్వారా వెంటనే చలానాలు కట్టించారు. ఈ తనిఖీ లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ఉయ్యూరు : రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలు, నేరచరితకు స్వస్థిపలికి సమాజంలో మంచి ప్రవర్తనతో మెలగాలని ఉయ్యూరు రూరల్ ఎస్సై సీహెచ్ అవినాశ్ అన్నారు. రూరల్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు ఆదివారం సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మానికొండ రోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజవర్గం గన్నవరం ఉంగుటూరు మండలాలకు ప్రధాన రహదారిగా ఉన్న గన్నవరం-మానికొండ మధ్య ప్రధాన ఆర్ అండ్ బీ రహదారి అధ్వానంగా తయారైంది. గన్నవరం మండలం బుద్దవరం, బూతిమిల్లిపాడు , తరిగొప్పల మానికొండ వరకు రోడ్డు అంతా గుంతల మయంగా దర్శనమిస్తోంది. పెద్ద పెద్ద గుంతులు పడి రహదారి మొత్తం పూర్తిగా పాడై ప్రయాణం చేయాలంటేనే నరకప్రాయంగా ఉంటుంది. చిన్నపాటి వర్షానికి కూడా రహదారి చెరువును తలపిస్తోంది సుమారు అరగంట పట్టే ప్రయాణం కాస్తా గుంతల కారణంగా గంట నుంచి రెండు గంటల సమయం పడుతుందని ప్రజలు వాపోతున్నారు. గన్నవరం, గుడివాడ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు అధ్వానంగా తయారైన రహదారిలో వెళ్లలేక నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా అర్ అండ్ బీ అధికారులు స్పందించి నూతన రహదారిని నిర్మించాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కృష్ణాపురంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పమిడిముక్కల : నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పేదల పార్టీని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీ రామారావుకు దక్కుఉతుందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరల కుమార్ రాజా అన్నారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు, చదువు కుంటున్న విద్యార్థులకు 15 వేల రూపాయలు నగదు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలను టిడిపి తన మ్యానిపెస్టోలో పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రామ్‌గోపాల్, మాజీ ఎంపీపీ మోటూరు వెంకటసుబ్బయ్య, కుమ్మర రామారావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి 2024 సంవత్సరంలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వస్తే ఆ రోజున ప్రభుత్వం అందించే పథకాలను ఇప్పుడే ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఆదివారం తెలిపారు. చినపారుపూడి గ్రామంలో టిడిపి పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం నాయకుడు దానబోయిన వెంకట నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రమేష్, నాయకులు మలినేని వినయ్ కుమార్, బోయిన రవి సంతోష్, కనుమూరి కిషోర్‌బాబు పాల్గొన్నారు. అలాగే మహేశ్వరపురంలో పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ విభాగం నాయకులు కలపాల కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరంకి శ్రీనివాస్, జన్యావుల రామచంద్రరావు ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి నమోదు చేశారు.



పమిడిముక్కలలో..



పెదపారుపూడిలో...


విజేతలకు బహుమతులిస్తున్న కలెక్టర్ రాజాబాబు

నేత్రదానంపై అవగాహన కల్పించాలి

- కృష్ణా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నేత్రదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. తాడిగడపలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ నందు నేత్రదాన వారోత్సవాలలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ నేత్రదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మరణించిన తరువాత నేత్రాలు మరొకరికి చూపును ప్రసాదించవచ్చని అన్నారు. నేత్రదానం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎల్‌వి ప్రసాద్ఐ ఇనిస్టిట్యూట్ సంస్థ వివిధ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల అభినందించారు. అలాగే నేత్రదానంపై విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించగా విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందచేశారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ అధిపతి డాక్టర్ అరవింద్ రాయ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8వ తేదీ వరకు నేత్రదాన ప్రచార పక్షోత్సవాలను నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా నేత్రదానం పట్ల అవగాహన కల్పించడంతో పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు


రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారిణి సుహాసిని

ప్రభుత్వాస్పత్రి సందర్శన

ప్రజాశక్తి - తిరువూరు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని తిరువూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని.ఆదివారం సందర్శించారు. వార్డులలో చికిత్స పొందుతున్న జ్వరపీ డుతులతో ఆమె మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రా మాల నుండి మొత్తం 11 మంది సాధారణ జ్వరాలతో బాధపడే వారేనని ఆసుపత్రి సూపరిండెంట్ గార్గేయ వివరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, ప్రభుత్వాసుపత్రి వైద్యులకు జిల్లా శాఖాధికారిణి పలు సూచనలు చేశారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తం గా ఉడాలని, అన్ని గ్రామాల్లో పారిశు ధ్య పనులు, దోమ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని ప్రయి వేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య సిబ్బందితో ప్రతిరోజూ జ్వర పీడుతుల గుర్తింపు సర్వే నిర్వహించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధి కారి డాక్టర్ మోతిబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, నర్సింహా నాయక్, షాకీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై నిరసన

ప్రజాశక్తి - వత్సవాయి : మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో సబ్‌స్టేషన్ ముందు గ్రామ ప్రజలు రోడ్డుపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు రెండు గంటల వరకు రోడ్డుపై బైఠాయించి కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమకు 24 గంటలు కరెంటు రావాలని గ్రామ ప్రజలు ఆందోళన చేశారు... అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

యువతకు ఉద్యోగాలెక్కడ ?

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

కొనసాగిన సమరభేరి


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం యువతను నిర్వీర్యంగా చేస్తున్నాయని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ మాటిచ్చారని 9 ఏళ్ళు గడిచినా ఎలాంటి పురోగతి లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రముఖ న్యాయవాది యస్.రమేష్ అన్నారు. ఆదివారం ఈ సమరభేరి కార్యక్రమంలో భాగంగా మేరకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. మోడీ మాట ప్రకారం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు చొప్పున 18 కోట్లు ఉద్యోగాలు రావాలన్నారు. లక్షల్లో అయినా ఉద్యోగాలు రావాలని అలా రాకపోగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేయకుండా తీసేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగాన్ని అధాని అంబానీ తదితర ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలను తక్షణ ఏజెండాగా పెట్టుకొని పరిష్కరించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగులను కలుపుకొని మహా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, సిటీ నాయకులు కె.దుర్గారావు, యువజన సంఘం నాయకులు నిజాముద్దీన్, శివ, శ్రీరామ్, రవి, విద్యార్థి సంఘం నాయకులు మను, యువత యశ్వంత్, మనీ, సిహెచ్ శీను, ఎస్కే పిరు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : కృష్ణలంక 21వ డివిజన్ సుందరయ్య గ్రంథాలయం సెంటర్ వద్ద ఆదివారం ధర్నా జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ... అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సోమవారం (4న) స్థానిక గాంధీనగర్‌లోని తహాశీల్దార్ కార్యాలయం సెంటర్‌లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కృష్ణ, బి.చిన్నారావు, నగర నాయకులు కోరాడ రమణ, శివాజి, లక్ష్మణకుమార్, గోపి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాచవరంలో ధర్నా

అధిక ధరలను నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మాచవరం, మారుతీనగర్‌లలో సమరభేరి కార్యక్రమంలో భాగంగా ధర్నా జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నటరాజు మాట్లాడుతూ... అధిక ధరలను నిరశిస్తూ ఈ నెల 4న (సోమవారం) తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు ధరల రూపంలో ప్రజలపై లక్షల కోట్ల భారాలు మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలబొమ్మ లక్ష్మణ, ముఠా కార్మికులు కె.రాము, జి.లచ్చయ్య, సింహాచలం, పి అప్పలనాయుడు, తవిటి నాయడు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగ సమస్య పరిష్కారం, ఉద్యోగాల భర్తీ చేయాలని కోరుతూ సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి. స్మార్ట్ మీటర్లు వద్దు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి. 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వాలి, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలి. నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలి, పెట్రోల్, డీజిల్ ,ధరలు నియంత్రించాలి. ధరల నియంత్రణ నిధి ఏర్పాటు చేయాలని కోరారు.

వత్సవాయి : వత్సవాయి మండలంలో గండివేడు గ్రామాల్లో పెంచిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ సభ్యులు కర్నాటి వెంకట సూర్య ప్రకాష్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ : 4వ తేదీ తహాశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాల్లో ప్రజలు పాల్గొవాలని ఆదివారం మాచవరం, మారుతీ నగర్‌లో సిపిఐ (ఎం) నాయుకులు బాలబొమ్మ లక్ష్మణ, జిల్లా కమిటీ సభ్యులు జి.నటరాజు ముఠా కార్మికులతో సంతకాలు సేకరణ, ధరలు తగ్గించాలని నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పెద్ద సంఖ్య హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికులు కె.రాము, జి.లచ్చయ్య,సి సింహాచలం, పడాల అప్పలనాయుడు, బి.థవిటి నాయుడు, ఎస్ లక్ష్మి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.


విజయవాడ కృష్ణలంకలో...


వత్సవాయిలో సంతకాల సేకరణ


జగ్గయ్యపేటలో కరపత్రాలు పంపిణీ...


మారుతీనగర్‌లో నిరసన ధర్నా చేస్తున్న దృశ్యం...

డిజిటల్ నైపుణ్యంపై 'సర్వీస్ నౌ' శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ డిజిటల్ వర్క్ కంపెనీ సర్వీస్ నౌ సంస్థ డిజిటల్ నైపుణ్యంపై శిక్షణ అందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని సంస్థ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో డిజిటల్ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా మాట్లాడుతూ 2024 నాటికి పదిలక్షల మంది వ్యక్తులకు నైపుణ్యం కలిగిన శిక్షణ అందించాలనేది ప్రదాన ఉద్దేశమని తెలిపారు. శిక్షణ ఇవ్వడం ద్వారా గ్లోబల్ టాలెంట్ హబ్‌గా అభివృద్ధి చేయడం తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఇందుకుగాను నాస్కామ్ అనే సంస్థతో కూడా కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ శిక్షణతో పాటు వెల్కమ్ టు సర్వీస్ నౌ, సర్వీస్ నౌ అడ్మినిస్ట్రేషన్ ఫండమెంటల్స్‌లో డిజిటల్ కెరీర్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

తెలంగాణ మద్యం అమ్మకం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని కన్నె వీడుగ్రామంలో ఆదివారం సాయంత్రం ఒక యువకుడి దగ్గర 40 తెలంగాణా మందు సీసాలు పట్టుకొని వదిలేసినట్లు సమాచారం. నలుగురు కానిస్టేబుల్‌లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు, సాయంత్రం వచ్చి ఒక వ్యక్తి మందు అమ్ముతుండగా 40 సీసాలు పట్టుకున్నట్లు తెలిసింది. తెలంగాణ బాటిల్స్‌గా గుర్తించారు. వాటి ఖరీదు రూ.5 వేల వరకూ ఉంటుందని అంచనా. కేసు నమోదు చేయకుండా పట్టుకున్న మద్యం సీసాలను బేరం కుదుర్చుకుని వదిలేసారా అని కొందరు గుసగుసలాడుతున్నారు. సుమారు రూ.20 వేల వరకు నలుగురే వ్యక్తులు బేరసారాలు ఆడినట్లు సమాచారం. పై అధికారులు వీరిపై దష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



దుర్గగుడిలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి ఆదివారం కావటంతో భక్తుల రద్దీ కనిపించింది. ఈ సందర్భంగా దేవస్థానం నందు ఆలయ అర్చకులు నిర్వహించిన సూర్యోపాసన సేవ, అమ్మవారి దర్శనార్ధం విశేషంగా విచ్చేసిన భక్తుల రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షించారు. శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన సేవల యందు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషంగా పాల్గొన్నారు.

బిజెపి నుంచి దేశాన్ని రక్షించుకుందాం

- సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కరపత్రాల పంపిణీ
- నేడు తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు




గుడ్లవల్లేరులో..



గన్నవరంలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మండలంలోని వడ్లమన్నాడు గ్రామ కూడలిలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సెంటర్ లో కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.పొలి నాయుడు సిపిఎం నాయకులు బి.వి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణ చేస్తేనే అప్పులు ఇస్తానని చెపితే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాలకులకు తాకట్టు పెట్టి న ఘనత రాష్ట్ర ప్రభుత్వం కే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని 2024 లో ఓడించాలని, లేకపోతే భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి ,మనుధర్మ శాస్త్రాన్ని దాని స్థానంలో ప్రతిష్టిస్తారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటినీ ప్రవేటు స్వదేశీ విదేశీ కసాయిలకు తెగనమ్మి భారత దేశ స్వావలంబన దెబ్బతీసి దేశాన్ని అధోగతి పాలు చెయ్యటానికి కంకణం కట్టుకున్న బిజెపి కి వ్యతిరేకంగా దేశాన్ని రక్షించుకోవటం కోసం ప్రజానీకం కదిలి రావాలని పిలుపునిచ్చారు. బ్లాక్ మార్కెట్ చట్టబద్దం చేసిన ఫలితంగానే ప్రజల నిత్యావసర వస్తువులను బ్లాక్ చేసి దోచుకుంటున్నారనీ ,ఈ దొంగల చేతికి బిజెపి తాళాలు ఇచ్చిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బోబ్బా సుబ్రహ్మణ్యేం, మాదాసు సుబ్బయ్య, బొమ్ము చిన్ని,పాత వెంకటేశ్వరరావు,ఈస నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగవ తేదీ మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నాదెళ్ల వారి పాలెం లో ఆదివారం సమరభేరి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరంసమరభేరి గోడ పత్రికను విడుదల చేశారు. తొలితగా మొవ్వ ప్రధాన కూడలిలో సమరభేరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మేడేపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి సేలం ప్రకాష్‌రావు, జుజ్జువరపు యోసేపు మండలంలోని చినపులపాక బొడ్డపాడు గ్రామంలో ఆదివారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగం, విద్యుత్ చార్జీల పెంపు,నిత్యవసర ధరల పెంపు వంటి ప్రజలపై భారాలు వేసే విధానాలను నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని కోరారు **ప్రజాశక్తి-గన్నవరం :** నిత్యవసర ధరలు, విద్యుత్ చార్జీల బారాలకు వ్యతిరేకంగా ఈ నెల నాలుగో తేదీన మండల తాహ సిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో వారం రోజులపాటు పెద్ద ఎత్తున కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. గన్నవరం, బుద్ధవరం, కేసరపల్లి, ముస్తాబాద, సూరంపల్లి, చనుపల్లివారిగూడెం, తెంపల్లి, మాదల వారి గూడెం, అల్లాపురం, పురుషోత్తపట్నం, సావరగూడెం, బీబీ గూడెం, చిక్కవరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కరపత్రాలు అందజేశామని తెలిపారు. దేశం మనుగడ సాధించాలంటే బిజెపి ఓడిపోవడమే మార్గం అన్నారు. 4వ తేదీన కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచినటువంటి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, ప్రజలపై భారాలు మోపద్దని డిమాండ్ చేస్తూ సోమవారం ఉంగుటూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలు ప్రజల పాల్గొవాలని మండల కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. తేలప్రోలు చెప్పి ఎస్సి పేటలో కరపత్రాలు పంపిణీ చేసారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. గ్రామ పార్టీ కార్యదర్శి చౌటుపల్లి ప్రభాకర్ భీమవరం సుబ్బారెడ్డి ఇందుపల్లి బాబురావు మరియు చెంపనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.పెనమలూరు: సమరభేరి కార్యక్రమంలో భాగంగా పోరంకి కమిషనర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు అన్నారు. సమరభేరికి సంబంధించిన ఇంటింటి కరపత్రాలు పంచుతూ సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళలక్ష్మి , సిపిఎం పార్టీ నాయకులు గుంజి నరసయ్య , పుసులూరి సత్యనారాయణ, సిహెచ్ చిన్ను. దమ్మాటి గోపి, అయ్యప్ప మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ భవాని, ఉప్పాడ ఈశ్వరి, దిసరి రమణమ్మ, విసం రవణమ్మ పాల్గొన్నారు.



తాడిగడపలో...



తోట్లవల్లూరులో..



ఉంగుటూరులో...



చల్లపల్లిలో...

15 నుంచి క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-గన్నవరం : పాఠశాల క్రీడా సమాఖ్య గన్నవరం నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 15,16 మరియు19 వ తేదీలో నియోజక వర్గ కేంద్రం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు ఆదివారం తెలిపారు. గన్నవరం శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్ నాయకత్వం లో గన్నవరం మండల అధ్యక్షులు అనగాని రవి , జడ్ పి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి ,సర్పంచ్ నిడమర్తి సౌజన్య , ఉప సర్పంచ్ పాలడుగు వేంకట రామవరప్రసాద్, (నాని)గారు, జడ్ పి కో ఆప్షన్ సభ్యులు శ్రీ యం. డి గౌస్ గారు తదితరులు ఆధ్వర్యంలోమండల విద్యా శాఖధికారులు బలరామ్ సింగ్,శ్రీమతి అర్ కమల, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నిమ్మగడ్డ రవీంద్ర భవాని,గార్ల పర్యవేక్షణలో, ఈ కార్యక్రమం జరుగుతుందని నాగరాజు తెలిపారు. కాగా ఈనెల 11వ తేదీ న అదెలిటిక్స్ అండర్-14,17 బాల బాలికలకు 15వ తేదీన అండర్-14,17 బాలురకు, క్రీడాంశాలలో 16వ తేదీన అండర్-14,17 బాలికల క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. 01- 1- 2010 తరువాత పుట్టినవారు అండర్-14కు 01- 01- 2007, తరువాత పుట్టినవారు అండర్ 17 కేటగిరి ఆడేందుకు అర్హులని తెలిపారు. మండలం లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియోజక నియోజకవర్గ స్థాయి ఎంపికలకు అర్హత సాధిస్తారని తెలిపారు. వివరాలకు 9490798909 నంబర్ లో సంప్రదించాలని కోరారు.



వెండి వస్త్రాన్ని బహుకరిస్తున్న దుర్గాప్రసాద్ దంపతులు

వెండి వస్త్రం బహూకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని గీత మందిరంలో వేంచేసి ఉన్న వేణుగోపాలస్వామి(కష్ణ ఆలయం) వారికి అవనిగడ్డ కు చెందిన పారిశ్రామికవేత్త పరుచూరి దుర్గాప్రసాద్ ఝాన్సీవాణి దంపతులు వెండి పాదపద్మములతో కూడిన వస్త్రాన్ని అందజేశారు. ఆదివారం ఆలయ ధర్మకర్త హరిబాబుకు ఈ వస్త్రాన్ని అందజేయగా ఈనెల 7వ తేదీన ఆలయంలో జరిగే కష్ణాష్టమి వేడుకలు సందర్భంగా స్వామివారికి ఈ వస్త్రాన్ని అలంకరిస్తారని హరిబాబు చెప్పారు. మూడున్నర కేజీల వెండి తో తయారుచేసిన ఈ వస్త్రం విలువ రూ రెండు లక్షల విలువ ఉంటుందని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చక స్వామి దివి నరసింహ మూర్తి వెండి వస్త్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించగా వస్త్రాన్ని బొక్కరించిన దుర్గ ప్రసాద్ దంపతులను శాలువా లు స్వామివారి జ్ఞాపికతో సత్కరించారు.

పెన్షన్‌దారుల చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం ఎన్ గొల్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో కొల్లు శేషసాయిమ్మ వికలాంగుల పింఛన్ పొందుతూ అనారోగ్య కారణంగా ఇటీవల మృతిచెందాడు. గ్రామంలో ఉన్న తోటి పెన్షన్ దారులు తలో వంద రూపాయలు వేసుకుని 30,200 శేషసాయమ్మ భర్త కొల్లు పెదనాగేశ్వరరావు కి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టా మోహన్ నాంచారయ్య,సచివాలయ కన్వీనర్లు గణేశన వెంకటేశ్వరరావు,గణేశన రమేష్, గహసారదులు బీమా శ్రీనివాసరావు, కొల్లు వరలక్ష్మి, మట్టా ఈశ్వరరావు , పెన్షన్ దారులు చిలంకుర్తి నాంచారయ్య, కనుమూరి సీతారామయ్య పాల్గొన్నారు.



వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 18 నుండి జరిగే ప్రతేక పార్లమెంట్ సమావేశలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి, ప్రతి పక్షనేత చంద్రబాబు వారి ఎంపిలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి కోట దానియేలు మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌జివో హూమ్‌లో ఎంఆర్‌పిఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీల జిల్లా స్థాయి



సమావేశాన్ని జిల్లా నాయకులు వేల్పూల నాగబాబు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బసవయ్య, వేల్పూల నాగబాబులతో కలసి జిల్లా ఇన్‌చార్జి కోట దానియేలు మాట్లాడుతూ మందా కృష్ణమాదిగ నేతృత్వంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకలు ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 4,5 తేదిలలో ప్రజాప్రతినిధులకు విన్నతి పత్రాలు, ఈ నెల 7 నండి జిల్లా కేంద్రలలో దీక్షలు, 8, 9వ తేది నుండి నియోజవర్గలలో రిలే నిరహర దీక్షలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో చంద్రబాబు, జగన్‌మోహనరెడ్డిలు ఎంఆర్‌పిఎస్‌కి ఇచ్చిన మాట్లాకు కట్టుబడి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు సహకరించాలన్నారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ఎంఆర్‌పిఎస్ సత్త చూపిస్తామాని హెచ్చారించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి కన్వీనర్లు చీలం శర్మ, రామరావు, నాయకులు వేల్పూల కిరణ్‌కుమార్, కోదమల గంగాధరావు, గుంటూరు నాగరాజు, చందు, లక్ష్మణ్, చంద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల భారతీ ఆస్పటల్ సమీపంలో అగ్నిప్రమాదం వల్ల రెండు గహాలు దగ్ధం కాగా బాధితులకు పులిగడ్డ జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి శివప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబుతో కలిసి బాధితులను పరామర్శించి శేషబాబు చేతుల మీదుగా రూ 5 వేల రూపాయల నగదును అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న దృశ్యం

కొండపల్లి బొమ్మ తయారీదారులకు నైపుణ్య శిక్షణ

- విక్రయాలకు అవసరమైన మార్కెటింగ్‌పైనా మార్గదర్శకాలు
- ఎస్ఎఫ్‌యుఆర్‌టిఐ పథకం కింద ప్రత్యేక కార్యక్రమాలు
- డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో అమలుకు చర్యలు



ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మల తయారీదారులకు నైపుణ్యాభివద్ధిని పెంచేందుకు చర్యలు చేపట్టనున్నారు. స్కీమ్ ఆఫ్ ద ఫండ్ ఫర్ రీజనరేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఇండస్ట్రీస్ (ఎస్ఎఫ్‌యుఆర్‌టిఐ) పథకం కింద ఈ కార్యక్రమాలను చేపట్టనున్నారు. తయారీదారులు ఎదుర్కొనే సవాళ్లను క్రమంగా తగ్గించడం, మెరుగైన శిక్షణను ఇవ్వడం, ముడిసరుకు నిర్వహణ, బొమ్మల ఉత్పత్తితో పాటుగా విక్రయాలు వంటి అంశాలను ఒకే గొడుకు కిందకు తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమ లక్ష్యం. అందులో భాగంగా కొండపల్లికి చెందిన చేతి వృత్తుల సొసైటీలను ఒకే గొడుగు కిందకు తేనున్నారు. దాదాపు 206 మంది చేతి వత్తుల కళాకారులకు సంబంధించిన 27 సొసైటీలను ఒకే గొడుకు కిందకు తీసుకొని రానున్నారు. ఈ కార్యక్రయానికి సంబంధించి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐ-ఎంఎస్ఎంఇ) నోడల్ ఏజెన్సీగా పని చేయనుంది. డిఆర్‌డిఏ ఈ కార్యక్రమాన్ని అమలు చేసే ఏజెన్సీగా బాధ్యతలు అప్పగించనున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఒక సంస్థ చేపట్టిన ప్రత్యేక అధ్యయనం అనంతరం కొండపల్లిలో ఈ చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. కళాకారులకు బొమ్మల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాపుణ్యాలను మెరుగు పరచనున్నారు. దీంతో పాటుగా బొమ్మల విక్రయాలకు అవసరమైన మార్కెటింగ్ ఎలా చేసుకోవాలనే దానిపై కూడా శిక్షణ ఇవ్వడంతో పాటు మార్గదర్శకాలను అందించనున్నారు. అంతేకాకుండా కొండపల్లి బొమ్మలను అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలను కల్పించేందుకు టాటా ట్రస్ట్ వంటి సంస్థల సహకారం కూడా అందించనున్నట్లు సమాచారం. ఈ ప్రత్యేక పథకానికి దాదాపు రూ.172.50 లక్షల బడ్జెట్‌ను కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. మరో వైపు హస్త కళాకారులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని విజయవాడ ఎంపీ కేశినేని నాని తన ఎంపీల్యాడ్స్ నిధుల నుంచి కళాకారుల వాటాగా రూ.29.50 లక్షలు ఇది వరకే కేటాయించారు. ఇదిలా ఉంటే ఒకే గొడుకు కిందకు తీసుకొని వచ్చిన సొసైటీలను కలిపి కొండపల్లి స్ఫూర్తి బొమ్మల పనివార్ల సంఘం పేరుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని ఆధ్వర్యంలోనే కొత్తగా అమలులోకి తేనున్న పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నారు. మరో వైపు తెల్లపునికి చెట్లకు చెందిన సాఫ్ట్ ఉడ్ నుంచి కొండపల్లి బొమ్మలు తయారు చేస్తారు. గతంలో కొండపల్లి రిజర్వు ఫారెస్టులో ఇవి విరివిగా పెరిగేవి. ప్రస్తుతం కొండపల్లి ప్రాంతంలో వీటి సంఖ్య బాగా తగ్గడంతో లభ్యత సమస్యగా మారింది. ఈ కొరత కారణంగా సుదూర అడవుల నుంచి వీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇది కళాకారులకు వ్యయ భారంగా మారుతోంది. అయితే దీనిని అధిగమించేందుకు సబ్సిడీని కూడా అందించాలని భావిస్తున్నారు. దాదాపు 50 శాతం సబ్సిడీని అందించనున్నట్లు సమాచారం.



నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామానికి చెందిన దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్ రావి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఉప్పులూరు గ్రామానికి చెందిన మర్రివాడ వెంకయ్య, భార్య అనంతలక్ష్మి స్థానిక ఎస్‌టి ఆన్స్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న భవ్యశ్రీకి, ఈడుపుగల్లు గ్రామానికి చెందిన నల్లమోతు రాజేష్‌కు నిత్యావసర సరుకులు, పుస్తకాలు, మందులు ఆదివారం అందజేశారు. ఇద్దరికీ రూ.3 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మాజీ ఎంపీపీ దేవినేని వెంకటేశ్వరప్రసాద్ (రాజా), ఉప్పులూరు సర్పంచ్ పందిపాటి ఇందిర, పడవల మధుసూదన్‌రావు, గోరంట్ల నరేంద్ర, పోతురాజు శ్రీనివాసరావు, చెల్లి సంగీతరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గద్దె శేషగిరిరావు, జాస్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

దిక్కుతోచని రైతన్న

పొలాలను చూసి నేల వంక నింగి వంక ధీనంగా చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. సాగునీరు వంతుల వారీగా ఇవ్వడం వల్ల కాలువ చివరి భూములకు నీళ్లు వెళ్లడం లేదని తమ దాకా వచ్చే సరికి వంతైపోయి పెద్ద కాలువలో నీళ్లు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మోపిదేవి మండలంలో కాల్వ చివర భూములు దగ్గర నుంచి అవనిగడ్డ దిగువన ఏ ఊరు వెళ్లినా నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలు దర్శనమిస్తున్నాయి. రైతు నాటిన మొక్క పచ్చగా బతకాలంటే పొలంలోకి మంచినీరు పెట్టి రెండు మూడుసార్లు నీటిని బయటికి మురుగుబోదె ద్వారా తరలిస్తారు. ప్రస్తుతం అలా చేయడానికి తగినంత సాగునీరు లేకపోవడంతో ఉన్న కొద్దిపాటి నీరు రైతుకు బంగారం కంటే విలువైనదిగా కనిపిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి దివిసీమలో వంతుల వారి విధానాన్ని రద్దు చేసి అన్ని ప్రధాన పంట కాలువలకు పుష్కలంగా సాగునీటి అందించాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

టిడిపిలో సీట్ల లొల్లి

గుడివాడ టిడిపి నాయకులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఆయన తాజాగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులతో మరోసారి సమావేశమయ్యారు. రావి వెంకటేశ్వరావుకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చి, పార్టీ టికెట్ వెనిగండ్ల రాముకు ఇవ్వాలనే ఆలోచన కూడా అధిష్టానం చేస్తుంది. వీరు కాకుండా మరో బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలా అనే దానిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుడివాడ నుంచి తాను పోటీ చేస్తానని రావి వెంకటేశ్వరరావు స్పష్టం చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపింది.

పొత్తులు, అభ్యర్థులు

టిడిపి జనసేన మధ్య పొత్తు సీట్లు కేటాయింపు ఆసక్తిగా మారింది. పెడన అసెంబ్లీ స్థానం నుంచి జనసేన అభ్యర్థి పోటీలో ఉంటారనే ఊహాగానాలు వినవస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో రాబిన్‌శర్మ టీం సర్వే నివేదికే ఫైనల్ అని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న పలువురికి వచ్చే ఎన్నికల్లో టిడిపి టిక్కెట్ లభించడంపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



సమయానికి తెరుచుకోని ఆరోగ్య కేంద్రం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: అజిత్ సింగ్‌నగర్ పరిధిలోని 61వ డివిజన్ శాంతినగర్లోని డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తొమ్మిది గంటలకు తెరవాల్సి ఉండగా పది గంటలవుతున్నా తెరుచుకోని పరిస్థితి నెలకొంది. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు ఎప్పుడు వస్తారని అడిగిన రోగులపై సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని రోగులు కోరుతున్నారు.

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కృషి

సంబంధించి పదో తరగతిలో 73 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలను అధిగమించి, గిరిజన విద్యార్థులు ఇంకా మెరుగైన ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుంచే కృషి జరుగుతుంది.

ప్రశ్న: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎన్‌టిఆర్ జిల్లా ఎలా ఉంది?

గత విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. కొండపర్వలో ఉన్న ప్రతిభా కళాశాలకు చెందిన సిహెచ్.చంద్రిక బైపిసిలో 982 మార్కులు సాధించింది. స్టేట్ మొదటి ర్యాంక్ సాధించినందుకు సిఎం చేతుల మీదుగా విద్యార్థిని రూ. లక్ష నగదు బహుమతి తీసుకుంది.

ప్రశ్న: జిల్లాలో మొత్తం స్కూల్స్, కళాశాలలు ఎన్ని?

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లాలో తొమ్మిది గిరిజన విద్యా సంస్థలు 2,028 విద్యార్థులతో నడుస్తున్నాయి. వీటిల్లో గిరిజన గురుకుల పాఠశాలలు ఆరు ఉన్నాయి. నాలుగు బాలికల పాఠశాలలు, మరో రెండు బాలుర పాఠశాలలు, ఒకటి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల (బాలురు), గిరిజన బాలికల ప్రతిభా కళాశాల ఒకటి (బాలికలు), గిరిజన ప్రభుత్వ కళాశాల వసతి గృహం ఒకటి (బాలికలు) నడుస్తున్నాయి. ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్లో 300 మంది విద్యార్థులున్నారు.

ప్రశ్న: గిరిజన ఆర్థిక సహకార సంస్థ ద్వారా డబ్బులు ఎంత మంజూరయ్యాయి?

ఎన్‌టిఆర్ జిల్లాలో గిరిజన ఆర్థిక సహకార సంస్థ ద్వారా 1141 మంది లబ్ధిదారులకు రూ.12.80 కోట్లు వివిధ పథకాలకు మంజూరు చేయడం జరిగింది. కిడ్నీ డయాలసిస్ సెంటర్‌కు రూ. 3 కోట్లు, గృహ సముదాయాలకు రూ. 85.80 లక్షలు, గృహ నిర్మాణాలకు రూ.97.55 లక్షలు, ఆర్థిక సహాయాలు 903 మంది లబ్దిదారులకు రూ.5.8 కోట్లు, శిక్షణా కార్యక్రమాలకు రూ.6.56 లక్షలు, మౌలిక వసతులకు రూ.2.82 కోట్లు మేర నిధులను మంజూరు చేయడం జరిగింది.

ప్రశ్న: విజయవాడలో ఎరుకుల వారికి తీసుకున్న చర్యలేమిటి?

విజయవాడ పట్టణ పరిధిలో ఎరుకుల వారు పందులు పెంచుకోవడానికి పాతపాడు గ్రామంలో ఒక ఎకరం భూమిని కేటాయించి, 52 ప్లాట్లు పంపిణీ చేయడం జరిగింది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా షెడ్డు ఏర్పాటు, బోరు, విద్యుత్, ప్రహరీగోడ ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రశ్న: జిల్లాలో యానాదుల డేటా కలెక్షన్‌కు తీసుకుంటున్న చర్యలు?

యానాదుల పూర్తి డేటా సేకరించడానికి "కేర్ ఎన్‌జిఒ" సహకారంతో కాబొ కలెక్ట్ అనే యాప్‌ను డెవలప్ చేసి దాని ద్వారా యానాది గిరిజనుల డేటా సేకరణ జరుగుతుంది. ఆ డేటా ఆధారంగా వారికి రావాల్సిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, డిఒబి, అమ్మఒడి, విద్య, ట్రైనింగ్, ఆర్థిక సహాయం అందే విధంగా చేస్తున్నాం. ఇప్పటి వరకు 50 గ్రామాల డేటా పూర్తి అయింది.

ప్రశ్న: గిరిజనుల మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలు ?


ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కోసం తొమ్మిది పనులకు రూ.2.82 కోట్లు మంజూరు చేసి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: జిల్లాలో గిరిజన జనాభా ఎంత? వారికి ఏ విధమైన సాయం అందుతుంది?

2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం గిరిజనులు 0.94 లక్షల మంది ఉన్నారు. వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం 2006 ఆర్ఒఎఫ్ఆర్ ప్రకారం అటవీ భూములను సాగు చేసుకోవడానికి ఎస్‌టి రైతులకు ఇప్పటి వరకు 986 పట్టాలకు 1,598 ఎకరాలు మంజూరు చేయడం జరిగింది.

అభివృద్ధికి నోచని హంసలదీవి బీచ్

- తగ్గుతున్న పర్యాటకులు
- మౌలిక సదుపాయాల కల్పనలో అధికారుల విఫలం



పర్యాటకులు లేక బోసిపోతున్న బీచ్

ప్రజాశక్తి-కోడూరు : గతంలో కోడూరు మండల శివారు హంసలదీవి సాగర తీరానికి ఆదివారం, సెలవు రోజుల్లో పర్యాటకులు భారీగా తరలి వచ్చేవారు నేడు ఆ పరిస్థితి లేదు అనడానికి ఎలాంటి సందేహం లేదు. హంసలదీవి సాగర తీరానికి (బీచ్‌కు) ఈ పరిస్థితి రావడానికి ప్రజలు అనుకునే ప్రధాన కారణాలు హంసలదీవి బీచ్ పరిసర ప్రాంతాలు ఎలాంటి అభివద్ధికి నోచుకోకపోవడం. ఆదిశగా అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని పనిచేయకపోవడం ఒక కారణమైతే, రోడ్ల వ్యవస్థ సరిగ్గా లేకపోవడం రెండవ కారణం. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఈ రెండు రాష్ట్రాల నలుమూలల నుంచి విహారయాత్రికులు మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం కోడూరు మండలంలో గల హంసలదీవి గ్రామంలో దేవతలచే నిర్మించబడిన దేవాలయంగా పిలువబడుతున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయన్ని దర్శించుకుని అనంతరం సాగర తీరంలో కుటుంబ సభ్యులతో పర్యాటకులు హాయిగా గడిపేవారు. కేవలం రోడ్ల వ్యవస్థ సరిగ్గ లేకపోవడం వల్లే పర్యాటకులు గత కొన్ని నెలలుగా హంసలదీవి తీరానికి రావడంలేదని ఈ ప్రాంతంలో ఓ ప్రచారం జరుగుతుంది. కారణాలు ఏవైనా గతంలో కంటే ఇప్పుడు హంసలదీవి బీచ్ కు పర్యాటకులు రావడం తగ్గింది అనేది వాస్తవం. ఇప్పటికైనా పర్యాటక శాఖ కు సంబంధించిన, మరియు రోడ్లు రవాణా వ్యవస్థకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు, చొరవ తీసుకుని వెంటనే అవనిగడ్డ నుంచి కోడూరు వరకు, పాలకాయతిప్ప కరకట్ట వద్ద నుంచి బీచ్ వరకు రోడ్లు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మేయర్ ఎన్నికకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయరుగా చిటికిన వెంకటేశ్వరమ్మ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. దీంతో నగర మేయర్ పీఠం ఎవరిదన్న ఉత్కంఠకు తెర పడింది. మేయరుగా వ్యవహరించిన మోకా వెంకటేశ్వరమ్మ మేయర్ పదవికి జూలై 13 న రాజీనామా చేయటంతో ఆమె స్థానంలో మరొకరిని మేయరుగా ఎన్నుకోనున్నారు. దాదాపు 50 రోజులకు పైగా మేయర్ సీటు ఖాళీగా ఉంది. మేయర్ రాజీనామా చేసి తర్వాత వెంటనే ఇన్చార్జి మేయరుగా ఎవరో ఒకర్ని నియమించాల్సి ఉంది. అయితే స్థానిక నగరపాలక సంస్థలో పరిస్థితి అలా జరగలేదు. ఒకపక్క మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ ఎమ్మెల్యే నాని గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూపులు చూస్తున్నారని ప్రచారం సాగింది. ఎట్టకేలకు గతంలో జరిగిన ఒప్పందంలో భాగంగా మేయరుగా చిటికిన వెంకటేశ్వరమ్మ ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం వెంకటేశ్వరమ్మ 43 వ వార్డు కార్పొరేటరుగా వ్యవహరిస్తున్నారు.

ముందుగా ప్రకటించిన విధంగానే

మచిలీపట్నం నగర పాలక సంస్థగా ఏర్పడి కొలువు తీరిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ల పదవీకాలం రెండేళ్ళకేనని, తర్వాత మూడేళ్ళు మరో ముగ్గురు ఆ పదవులను అలంకరిస్తారని ఆనాడే మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) నిర్ణయించి వైకాపా కార్పొరేటర్లకు చెప్పారన్న విషయం విధితమే. మచిలీపట్నం నగరపాలక సంస్థ పాలక వర్గం కొలువు తీరి మార్చి 17 వ తేదీకి రెండేళ్ళు పూర్తయి నాలుగు నెలలు కావస్తోంది. కాగా తొలి రెండేళ్ల కాలంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లుగా కవిత, లంకా సూరిబాబు పేర్లను ప్రకటించారు. అలాగే తర్వాత మూడేళ్ళ కాలానికి మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లను ప్రకటించారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం చిటికిన వెంకటేశ్వరమ్మ నగర మేయరుగా ఎన్నికకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

మరోసారి పార్లమెంట్‌లో అడుగుపెడతా : కేశినేని

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పార్లమెంటు సభ్యుడిగా మూడోసారి పోటీ చేసి పార్లమెంటులో అడుగు పెడతానని విజయ వాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. శనివారం రాత్రి పంజా సెంటర్‌లో జరిగిన పశ్చిమ నియోజకవర్గ టిడిపి పశ్చిమ మైనార్టీ సీనియర్ నాయకులు ఎంఎస్.బేగ్ పుట్టినరోజు వేడుకల్లో కేశినేని శ్రీనివాస్ (నాని) ముఖ్యఅతిధిగా హాజరై, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ 2024లో జరగనున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా ఎంఎస్.బేగ్ విజయం సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, స్థానిక తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బేగ్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీచేశారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపి కేశినేని, బేగ్

అంధకారంలో ఎస్‌సి, బిసి కాలనీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్ర శివారు గ్రామం వెంపటిగూడెం, గోపాలపురం గ్రామాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి చెందిన శివారు గ్రామాలు అయినప్పటికీ అటవీ ప్రాంతంలో ఉన్న ఇబ్బందులను ఇక్కడ ప్రజలు అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొత్త రెడ్డిగూడెం నుండి వెంపటిగూడెం, గోపాలపురం వెళ్లే దారిలో ఉన్న కోళ్ల పరిశ్రమ వరకు 24 గంటల విద్యుత్ సరఫరా లైన్ వేశారని అక్కడ నుంచి తమ నివాస ప్రాంతాలకు 24 గంటల విద్యుత్ సరఫరా లైన్ వేయకుండా ఆపి వేయడంతో ప్రస్తుతం చాలా ఇబ్బందులు పడుతున్నామని అక్కడ నివసిస్తున్న ఎస్సీ, బిసి వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుండగా ప్రస్తుతం మైలవరం ఎమ్మెల్యే గా ఉన్న వసంత వెంకట కృష్ణ ప్రసాదు గెలుపొందిన తొలిరోజుల్లో చేసిన పాదయాత్ర సందర్భంగా ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. వెంటనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఈ సమస్య పరిష్కారానికి కాలేదని అక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా వలనలో ఓల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లోఓల్టేజీ కారణంగా ఇంట్లో లైట్లు, ఫ్యాన్‌లు, టివి సరిగ్గా పనిచేయడం లేదని, దోమల బెడద తీవ్రంగా ఉందని, కరెంటు కోతలు వలన రాత్రి వేళల్లో దోమల బెడదతో పిల్లలు నిద్ర లేకుండా జాగారం చేయాల్సి ఉంటుంది ఆవేదన వ్యక్తంచేశారు. కనుక తమ నివాస ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శివశక్తి పేరు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం : జెవివి

ప్రజాశక్తి - తిరువూరు : సైన్స్ పేరుతో సూడో (నకిలీ సైన్స్) సైన్సును ప్రచారం చేస్తున్నారని, చంద్రయాన్-3 విజయవంతం కావడంలో అన్ని మతాలకు చెందిన శాస్త్రవేత్తలు కృషి చేశారని, కానీ ఒక మతానికి చెందిన శివశక్తి పేరు పెట్టడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జనవిజ్ఞా నవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ అన్నారు. జనవిజ్ఞానవేది క(జెవివి) ఎన్టీఆర్ జిల్లా రెండవ మహాసభ తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వి.మురళీమోహన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను వివరిస్తుంటే జన విజ్ఞాన వేదిక మతాలకు వ్యతిరేకమనే ప్రచారాన్నీ కొంత మంది చేస్తున్నారని, జనవిజ్ఞానవేదిక అన్ని మతాల్లోని మూఢనమ్మకాలకు వ్యతిరేకమని గుర్తుచేశారు. చంద్ర యాన్-3 ని మనం విజయ వంతంగా నిర్వహించుకునే పరిస్థితులు ఒకవైపుంటే అదే చంద్రుని చుట్టూ అలుముకున్న మూఢనమ్మకాలు మరొకవైపు ఉన్న పరిస్థితుల మధ్య మనం ఉన్నామని జనవిజ్ఞానివేదిక జిల్లా గౌరవా ధ్యక్షులు డాక్టర్ మహా భాష అన్నారు. ఈపరి స్థితులు మారా లంటే విద్యా ర్థులు శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ఆకర్షితులయ్యే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని జెవివి నాయకత్వానికి ఆయన సూచించారు. మహా సభలో జెవివి జిల్లా గౌరాధ్యక్షులు డాక్టర్ వల్లభ నేని రవీంద్ర, జిల్లా ప్రధా న కార్యదర్శి ఎల్. గంగాధరరావు, చెకుముకి రాష్ట్ర కార్యదర్శి ఎం.హరికృష్ణ మాట్లాడారు.



మాట్లాడుతున్న జెవివి నాయకులు



ఆకాశాన్నంటుతున్న ధరలు

- కుటుంబాలు గడవక ఇబ్బందులు
- నేడు తహసీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఎం ధర్నాలు

ప్రజాశక్తి-విజయవాడ : పెరిగిన ధరలతో నానాటికీ ఖర్చులు పెరుగుతున్నాయని, ఆదాయాలు తగ్గుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో కుటుంబాలు కూడా గడవటం కష్టంగా ఉందని ప్రజల నుంచి స్పందన వ్యక్తం అయిందని సిపిఎం నేతలు వ్యక్తం చేస్తున్నారు. రిటైల్ ధరల పెరుగుదల ఈ ఏడాది జూన్ మాసంలో 4.87 శాతం ఉండగా, జులై లో 7.44 శాతానికి పెరిగింది. సరుకుల ధరల పెరుగుదల 11.5 శాతం, కూరగాయల ధరలురూ.37.3, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు 13, సుగంధ ద్రవ్యాలు 21.6, పాలు 8.34 శాతానికి పైగా పెరిగాయి. గత పది సంవత్సరాల్లో ఇదే అత్యధిక పెరుగుదల అని ప్రభుత్వ గణాంకాలు వివరిస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల ప్రభావం పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావాన్ని చూయిస్తున్న నేపథ్యంలో పోరాటమే తప్పా...మరో మార్గం లేదని ప్రజలు ఆందోళనకు సిద్ధం అవుతున్నారు.

సిపిఎం విస్తృత ప్రచారం

ప్రజలు ఎదుర్కొంటున్న అధిక ధరలు, నిరుద్యోగ సమస్య, విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న "సమరభేరి" కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగే మహా ధర్నా కార్యక్రమానికి విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రజలు, సిపిఎం శ్రేణులు, అభిమానులు సిద్ధమయ్యారు. విజయవాడ నగర వ్యాప్తంగా జరిగే ధర్నా కార్యక్రమం స్థానిక గాంధీనగర్ తహశీల్దార్ కార్యాలయం (సెంట్రల్ మండలం) వద్ద జరుగుతుండగా, రూరల్ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 18 మండలాల తాహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ధర్నా కార్యక్రమాల్లో భారాలు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు ఆయా రంగాల్లోని కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు సిపిఎం నేతలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ చార్జీల పెరుగుదలతో పాటు స్థానిక సమస్యలను జోడించి ఆగస్టు 30 నుంచి ఈ నెల 3 వ తేదీ వరకు విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సిపిఎం నాయకులు, ఆపార్టీ శ్రేణులు సోమవారం (4న) తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. విజయవాడ సెంట్రల్ సిటీలో గత నెల 25 నుంచే ప్రచారాన్ని ప్రారంభించి, నేటి వరకు నిర్వహిస్తూనే ఉన్నారు. సోమవారం జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం శ్రేణులు వివిధ రూపాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాయి. పాదయాత్రలు, సంతకాల సేకరణ, గ్రూపు మీటింగ్‌లు, జనరల్ బాడీలు, ఇంటింటికీ కరపత్రాల పంపిణీ, విద్యుత్ బిల్లుల దహనం, సచివాలయాల వద్ద నిరసన ధర్నాలు, కార్మికవర్గం పని ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లో ప్రచారం, గేట్ మీటింగ్‌లు తదితర రూపాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. పేద, మధ్యతరగతి ప్రజలు, భవన నిర్మాణం, ముఠా, షాపు, ఆటో, మునిసిపల్, హాకర్స్, రిక్షా, షాపు ఎంప్లాయీస్ తదితర రంగాలకు చెందిన కార్మికవర్గం అడ్డాల్లో సిపిఎం నేతలు, ఆపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారులు, చేతి వృత్తులు తదితర ఏరియాల్లో ప్రచారం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆటో ద్వారా డివిజన్ల వారీగా మైక్ ప్రచారం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి, ఆంజనేయులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, కోటా కళ్యాణ్, బోయి సత్యబాబుతో పాటు ఆపార్టీ జిల్లా, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

ఉదయభాను ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ప్రపంచంలోనే అత్యంత అతి పెద్ద దేవాలయం అయిన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ పాలకమండలి సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గం శాసన సభ్యులు సామినేని ఉదయభాను ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. అంతక ముందు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల ఆలయ అధికారులు వారికి స్వామి వారి శేష వస్త్రాలు ఫోటోలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం అధికారులు, ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు, ప్రజలు తమ అర్జీలను గ్రామ, వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చని పేర్కొన్నారు.

పారిశుధ్య మెరుగుదలకు ప్రజల సహకారం అవసరం:

కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరంలో శానిటేషన్ మెరుగుదలకు నగర ప్రజల సహకారం ఎంతో అవసరమని, మెరుగైన ర్యాంక్ సాధన దిశగా నగరపాలక సంస్థ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విజయవాడ నగరంలోని ప్రతి శానిటరీ డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించాలని కోరారు. వ్యర్ధాలను డ్రైనేజిలలో, కాలువలో వేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి అందించాలని కోరారు. ఇంటి నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే తడి పొడి , ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి ఇవ్వాలని అన్నారు. స్వచ్ఛ విజయవాడ సాకారానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు కషి చేయాలన్నారు. దుకాణాలు, వ్యాపార వాణిజ్య కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ ముందు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు". డస్ట్‌బిన్ లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతా దారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పిం చాలని సూచించారు". "షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉం టే షాపు నిర్వహకునికి జరిమానా విధించాలని హెచ్చరించారు.

ప్రొఫెసర్ ఉదయశ్రీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ కొంపెల్లి ఉదయశ్రీకి సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ నుంచి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ బెస్ట్ టీచర్ అవార్డు - 2023 లభించింది. ఆదివారం విజయ వాడలోని హోటల్‌లో జరిగిన కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ.కె.రామమోహనరావు, కష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ డి.సూర్యచంద్రరావు అవార్డులను అందజేశారు. డాక్టర్ కొంపెల్లిట్ ఉదయ శ్రీ విజయవాడ సమీపంలోని నున్న ప్రాంతానికి చెందినవారు, PB సిద్ధార్థ కళాశాలలో ఇన్‌ఛార్జ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్‌లో అంకితభావంతో పని చేసినందుకు, 2023 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఉదయశ్రీని నామినేట్ చేసింది. అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బోటనీ విభాగాధిపతి డాక్టర్ ఎ.అమతవల్లి, సోలేట్ ప్రతినిధి టి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చర్మ సౌందర్యానికి అత్యాధునిక చికిత్స

శ్రీ తేజస్ స్కిన్ మెడ్ సెంటర్ ప్రారంభంలో వక్తలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : చర్మ సౌందర్యానికి అత్యాధునిక చికిత్స అందించేందుకు నగరంలో డాక్టర్ శ్రీతేజాస్ స్కిన్ మెడ్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ప్రముఖ డేర్మటాలజిస్ట్, కాస్మొటాలజిస్ట్ డాక్టర్ శ్రీ తేజ అన్నారు. గురునానక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ తేజాస్ స్కిన్ మెడ్ సెంటర్ ఆదివారం ప్రారంభమైంది. తొలుత డాక్టర్ శ్రీ తేజ మాట్లాడుతూ చర్మ, జుట్టు సమస్యలకు సంబంధించి అత్యాధునిక వైద్య టెక్నాలజీతో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో చర్మ సౌందర్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని పూర్తి చర్మ వైద్య నిపుణుల పర్యవేక్షణలో చర్మ సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా విశాఖపట్నంలో శ్రీ తేజస్ స్కిన్‌మెడ్ సెంటర్ ద్వారా సేవలను అందిస్తున్నామని తెలిపారు. సుమారు 10 వేలకు పైగా కస్టమర్లకు సేవలను అందించమని అన్నారు. విజయవాడ నగర వాసులకు కూడా సేవలు అందించేలా నగరంలో క్లినిక్ ప్రారంభించామని అన్నారు. అలాగే హెయిర్ గ్రోత్ ట్రీట్మెంట్ కూడా వుందని అన్నారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సకు సంబంధించి అడ్మిషన్, పెయిన్, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించడం తమ ప్రత్యేకత అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం బిఎన్ఐ (బిజినెస్ నెట్వర్క్ ఇండియా) ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి.టి.రమేష్ మాట్లాడుతూ శ్రీ తేజ స్కిన్ మెడ్ క్లినిక్ చికిత్సలో



అగ్రగామిగా వుందని విశాఖలో ఎంతో మందికి సేవలు అందించారని, విజయవాడలో కూడా క్లినిక్ ప్రారంభించడం అభినందనీయం అని తెలిపారు. బి.ఎన్.ఐ.విజయవాడ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ జై దేశాయ్, విశాల్ దేశాయ్ మాట్లాడుతూ చర్మ సంబంధ సమస్యలు, జుట్టుకు సంబంధించిన చికిత్స అందించేందుకు నగరంలో క్లినిక్ ప్రారంభించారని అన్నారు. హై టెక్నాలజీ సేవలతో అనుభవ్నులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ తేజను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజస్ స్కిన్ మెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆదిత్య, బిఎన్ఐ సభ్యులు మిథున్, పలువురు ప్రముఖులు.వైద్యులు పాల్గొని డాక్టర్ శ్రీ తేజను అభినందించారు.

కాలేయ మార్పిడి చికిత్సలు పెరగాలి

ఎపి ప్రభుత్వం సబ్సిడీ పెంచాలి
ప్రపంచ ప్రఖ్యాత వైద్యులు డా. మహమ్మద్ రేలా



మాట్లాడుతున్న డాక్టర్ మహమ్మద్ రేలా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆధునిక సమాజంలో కాలేయ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని, అయితే అందుకు అనుగుణంగా చికిత్సల సంఖ్య కూడా పెరగాల్సిన అవసరం ఉందని ప్రపంచ ప్రఖ్యాత వైద్యులు డా. మహమ్మద్ రేలా అన్నారు. విజయవాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేలా పాల్గొని ప్రసంగించారు. కాలేయ వ్యాధులు ప్రధానంగా ఆహార అలవాట్లు, మద్యపానం వల్ల సంభవిస్తాయని తెలిపారు. కొందరికి పుట్టినప్పటి నుంచి, కొందరికి స్థూలకాయం, ఊబకాయం ద్వారా, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతింటుందని, అయితే విదేశాల్లో ఉన్న అధునాతన చికిత్సా విధానాలు ప్రస్తుతం మన దేశంలో కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. దేశంలో ఈ చికిత్సలందించే కేంద్రాలు 200 కు పైగా ఉన్నాయన్నారు. అయితే కాలేయ మార్పిడి చికిత్స, ప్రాధాన్యం పట్ల అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, ఏటా 20000 కాలేయ మార్పిడి చికిత్సలు జరగాల్సిన అవసరం ఉంటే, 3 వేలు మాత్రమే జరుగుతున్నాయని రేలా వివరించారు. కాలేయ మార్పిడికి ఏపీ ప్రభుత్వం రూ. 10 లక్షలే సబ్సిడీ ఇస్తోందని, ఆ మొత్తం మరింత పెరగాలని కోరారు. కాలేయం మాత్రమే దాత ఇవ్వడం ద్వారా ఇద్దరి శరీరాల్లో మళ్లీ పెరుగుతుందని, కనుక రోగి బంధువులు ధైర్యంగా కొంత భాగాన్ని దానం చేయవచ్చని సూచించారు.ఆరోగ్య అలవాట్లను మార్చుకోవడం ద్వారా, సరైన వ్యాయామం చేయడం ద్వారా, ఆల్కహాల్ కు దూరంగా ఉండటం ద్వారా కాలేయ వ్యాధులను రాకుండా దూరం పెట్టవచ్చని సూచించారు. అనంతరం ఐఎంఏ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు డా. ఎంఏ రహమాన్ మాట్లాడుతూ దేశంలో ఏటా 3000 కాలేయ మార్పిడి చికిత్సలు జరుగుతుంటే, పది శాతం రేలా చేతుల మీదుగా జరుగుతున్నాయని తెలిపారు. సమావేశంలో ఐఎంఏ విజయవాడ కార్యదర్శి డా. పీవీ దుర్గారావు, వైస్ చైర్మన్ డా. సీహెచ్ మనోజ్ కుమార్, డా. సీహెచ్ చంద్రశేఖర్, డా. చెరువు శ్రీనివాస్, సీ శాస్త్రి, వైద్యులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద దారి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో న్యూ రాజరాజేశ్వరి పేట ప్రజలకు అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి క్రింది నుండి రైల్వే అధికారులు తక్షణమే దారి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ న్యూ రాజరాజేశ్వరి పేటలో సుందరమ్మ దిబ్బ, అమరావతి కాలనీ, అరుణోదయ నగర్, సుబ్బరాజు నగర్ ప్రాంతాల ప్రజలకు రెండు సంవత్సరాల నుండి రైల్వే అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్వహిస్తూ అనేక సంవత్సరాల నుండి ప్రజలు ఉపయోగించే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి క్రింద నుండి దారిని మూసివేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. స్కూల్ పిల్లలకు, పనికి వెళ్లే కార్మికులకు, ఉద్యోగాలకు వెళ్లేవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. అనేకసార్లు ప్రజాప్రతినిధులకు రైల్వే అధికారులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం చేయట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే బ్రిడ్జి పైనుండి రైల్వేట్రాక్ దాటుతూ అనేకమంది చనిపోతున్న రైల్వే అధికారులలో చలనం లేదని ఆయన అన్నారు. నిత్యవసర ధరలు పెరిగిపోవడం, విద్యుత్ చార్జీలు చెత్త పన్ను, ఆస్తి పన్ను భారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. దారి లేకపోవడం వల్ల వారికి వచ్చే ఆదాయంలో సగం ఆటో చార్జీల కే పోతుంటే వారు ఏమి తిని బతకాలని ఆయన రైల్వే అధికారులును ప్రశ్నించారు.



బ్రిడ్జి కింద పరిశీలిస్తున్న బాబూరావు

ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి క్రింద నుండి ప్రజలకి దారి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి క్రింద నుండి ప్రజలకి దారి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన ఉధతం చేస్తామని ఆయన ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారులును హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి భూపతి రమణ, యం.బాబురావు స్థానిక నాయకులు ఎం.వి.రమణ, టి.శ్రీను, మీసాల సూర్యనారాయణ, మీసాల లక్ష్మణరావు, బి.దుర్గమ్మ, లక్ష్మి, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'వి'పోస్టు పెయిడ్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి తన వినియోగదారులకు తగిన ప్రయోజనాలను అందించాలనే ఉద్దేశంతో పోస్టు పెయిడ్ ఆఫర్లను అందిస్తు న్నట్లు వి స్టోర్ ఇన్‌ఛార్జి ఈశ్వర్.కె. ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిసారిగా ఛాయిస్ పేరుతో సరికొత్త ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఇది పోస్టు పెయిడ్ వినియోగ దారు లకు వినోదం, ఆహారం, ప్రయాణం, మొబైల్ భద్రత అంతటా ప్రత్యేకమైన జీవనశైలి ప్రయో జనాలను ఎంచుకునే స్వేఛ్చను కల్పిస్తుందని తెలిపారు. పోస్టు పెయిడ్ కస్టమర్లకు తమకు కావాల్సిన ప్రయోజనాలను ఎంచుకోవడంతో పాటు ప్రత్యేక ఆఫర్లు కూడా అందిస్తున్నామని తెలిపారు. వి ఇండివిడుయల్, ఫ్యామిలీ పోస్టు పెయిడ్ వినియోగదారులు నాలుగు ప్రత్యేక వర్గాలలో తమకు నచ్చిన ప్రీమియం భాగస్వా మి నుండి అనేక రకాల ప్రయోజనాలను ఎంచుకునేలా రూపొందించినట్లు తెలిపారు.



వెలగని విద్యుత్ దీపం

పశ్చిమ రైల్వేస్టేషన్ రోడ్లో వెలగని వీధిలైట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గత నెల రోజులుగా పశ్చిమ రైల్వేస్టేషన్ రోడ్డులో వీధిలైట్లు వెలగకపోవటంతో రాత్రి సమయంలో రైల్వేస్టేషన్ నుండి వన్‌టౌన్ పలు ప్రాంతాలకు వెళ్ళేవారు బ్లేడ్ బ్యాచ్ వారి ఆగడాలకు గురవుతున్నారని, వెంటనే విద్యుత్ శాఖాధికారులు దీనిపై దృష్టి పెట్టి వీధిలైట్లు వెలిగేలా చూడాలని సిఐటియు పశ్చిమ సిటీ నగర కమిటీ కోశాధికారి బాబూఖాన్, సభ్యులు విక్రమ్ శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలోని 54వ డివిజన్ ప్రాంతంలోని (54/187/58, 56, 54) మూడు విద్యుత్ స్తంభాలు నెల రోజులకు పైగా వెలగటం లేదు. దీనివలన ఈ రోడ్డులో రాత్రి సమయాల్లో స్టేషన్ నుండి ఇళ్ళకు వెళ్ళే ప్రయాణికులను, పాదచారులను, కార్మికులను అసాంఘిక శక్తులు, బ్లేడ్ బ్యాచ్ వారు అటకాయించి దాడిచేసి వారి వద్ద ఉన్న నగదు, ఇతర వస్తువులను బలవంతంగా దొంగిలిస్తున్నారని, అడ్డుకున్న వారిపై దాడిచేసి బ్లేడ్‌లతో గాయాలపాలు చేసి ప్రాణాలు తీసే పరిస్థితి నెలకొంటోందని వారు వాపోయారు. పశ్చిమ నియోజకవర్గంలోని వెస్ట్ రైల్వేస్టేషన్, పంజా, సొరంగం, వించిపేట తదితర ప్రాంతాల్లో బ్లేడ్ బ్యాచ్‌కి చెందిన వ్యక్తులు రాత్రి సమయంలో సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ, దోపిడీలకు పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.